క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని పెద్దగుట్ట నరసింహస్వామి ఆలయ ముఖద్వారంపై బుధవారం నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పురోహితులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని జరిపించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజలు నిర్ణయిస్తే పోటీచేస్తా



అమర్‌నాథ్‌బాబు

బోధన్‌టౌన్(బోధన్): నియోజకవర్గ ప్రజలు నిర్ణయిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పెంటా ఖుర్దా సొసైటీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు అమర్‌నాథ్‌బాబు అన్నారు. బోధన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాను ప్రజల మధ్యనే ఉన్నానని, పార్టీలకు అతీతంగా సేవలందించానని పేర్కొన్నారు. చక్కర కర్మాగారం, రైతుల సంక్షేమం కోసం పాదయాత్ర చేశానని గుర్తు చేశారు. వచ్చే 10 రోజుల పాటు నియోజక వర్గంలో పాదయాత్ర చేసి ప్రజల ఆశీర్వదిస్తే ప్రజలకు సేవ చేసేందుకు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పేర్కొన్నారు. ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారని విలేకరులు ప్రశ్నించగా.. సమాధానాన్ని దాట వేశారు.

యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా జిషన్

భీమ్‌గల్: మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా మహమ్మద్ జిషన్ నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్రబాబు బుధవారం ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భీమ్‌గల్ పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, వాక మహేశ్, సుంకరి సురేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమాన్‌చాలీసా పారాయణంపై ప్రచారం



మాక్లూర్: తిరుపతిలో వచ్చే ఏడాది జనవరి 21న నిర్వహించనున్న కోటి హనుమాన్‌చాలీసా పారాయణ మహాయజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుధవారం గ్రామాల్లో అయోధ్య ప్రచార రథంతో ప్రచారం చేశారు. మండలంలోని మదనపల్లి, చిన్నాపూర్, అడవి మామిడిపల్లి, గుత్ప గ్రామాల్లో అయోధ్య ప్రచారరథం ఊరేగింపు నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంగోనె సంతోష్, శేఖర్, నెహ్రూ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మైనారిటీల చేరిక



బాల్కొండ: మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనారిటీ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి సునీల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. కాంగ్రెస్ విజయానికి సమష్టిగా కృషి చేయాలని సునీల్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో భారీర్యాలీ నిర్వహించారు.

వైభవంగా శోభాయాత్ర



ఆర్మూర్‌లో అమ్మవారి శోభాయాత్ర



ముప్కాల్‌లో..



కోటగిరిలో..



ముప్కాల్‌లో కోలాటం ఆడుతున్న మహిళలు

శరన్నవరాత్రులు ముగియడంతో అమ్మవారి ప్రతిమలతో మంగళ, బుధవారాల్లో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలో రెండురోజులపాటు శోభాయాత్ర కొనసాగింది. శివుడు, అమ్మవారి వేషధారణతో భక్తులు శోభయాత్రలో అలరించారు. మోస్రాలో 51 శక్తి పీఠాల దుర్గామాతలను ప్రత్యేక ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి శోభాయత్ర నిర్వహించారు. చుట్టపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. దాండియా, కోలాటాలు, డీజే సౌండ్‌లతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించి అమ్మవారి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. – సాక్షి నెట్‌వర్క్



వర్నిలో మహిళల కోలాటం..



మోస్రాలో దుర్గామాత శోభాయాత్ర



కల్లూర్‌లో..

ప్రజాసంక్షేమ పాలన అందించేది కాంగ్రెస్సే..

బోధన్‌టౌన్(బోధన్): ప్రజాసంక్షేమ పాలనను అందించేది కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 15, 8 వార్డుల్లో బుధవారం ఇంటింటికీ ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం నిర్వహించారు. రాకాసీపేట్‌లోని బీఆర్‌ఎస్ నాయకుడు అర్షద్ ఆధ్వర్యంలో 200 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరగా, సుదర్శన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాజీ డీసీసీబీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు గంగాధర్ పట్వారీతోపాటు ఇతర నాయకుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్.. ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. దేశాభివృద్ధే ధ్యేయమని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాల ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను విడదీసి దేశాన్ని పాలిస్తున్నదని విమర్శించారు.



పార్టీలోచేరిన వారితో సుదర్శన్‌రెడ్డి

నిజాం షుగర్స్‌ను మూసిన ఘనత బీఆర్‌ఎస్‌దే..

నిజాంషుగర్స్‌ను మూసివేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందని, నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే షకీల్ చేసిందేమీ లేదని, అభివృద్ధిపై ప్రశ్నిస్తే కేసులు బనాయించారన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు. నాయకులు తాహెర్‌బిన్ హందాన్, కౌన్సిలర్లు శరత్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, పిట్ల సత్యం, హన్మంత్ రావు, ప్రసాద్, నరేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ రమేశ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి భరత్, ఎంఆర్ఐ సాయిలు, జీపీ కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రనగర్‌లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీవో

నందిపేట మండలంలో..

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని ఆంధ్రనగర్, కొల్‌పూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీవో పీడీ చందర్‌నాయక్ బుధవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐకేపీ డీపీఎం సాయిలు, ఏపీఎం మాణిక్యం, సీసీ వెంకటేశ్, కమిటీ సభ్యులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

మండలాల్లో 'అమృత్ కలశ్‌యాత్ర'



నందిపేటలో



రుద్రూర్ ర్యాలీ..

రుద్రూర్/నందిపేట్(ఆర్మూర్)/బాల్కొండ/మాక్లూర్: రుద్రూర్, కోటగిరి, నందిపేట్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా, మాక్లూర్ మండల కేంద్రాల్లో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యోగులు బుధవారం 'అమృత్ కలశ్ యాత్ర' నిర్వహించారు. 'మేరా మాటీ మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సేకరించిన మట్టి, బియ్యంతో కూడిన కలశాలతో ర్యాలీ నిర్వహించారు. కోటగిరిలో సైనికులను సన్మానించారు. కలశాలను జిల్లా కేంద్రంలోని నెహ్రూయువకేంద్రానికి పంపించారు. ఎంపీడీవోలు బాలగంగాధర్, మనోహర్‌రెడ్డి, నాగవర్ధన్, సంతోష్‌కుమార్, దామోదర్, శ్రీనివాస్, క్రాంతి, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, ప్రభాకర్, ఎంపీవోలు మారుతి, కిరణ్, గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఐకేపీ, ఉపాధిహామీ, అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాక్లూర్‌లో..



బాల్కొండలో..

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పెర్కిట్(ఆర్మూర్): ప్రజలు బీఆర్‌ఎస్‌కు అండగా నిలిచి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్మూర్ మండలం పిప్రిలో బుధవారం నిర్వహించిన ప్రజాఆశీర్వాద యాత్రలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్‌పాలనలో తెలంగాణ సంక్షేమం, అభివృద్ధిలో భారత దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు అలాగే ఆర్మూర్ నియోజకవర్గాన్ని సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం పిప్రిలో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆసపురం దేవి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సో మ హేమంత్‌రెడ్డి, ఎంపీటీసీ సామెర సురేశ్, నాయకులు ఇట్టెడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నందిపేట్/పెర్కిట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రానికి చెందిన తాటికాయల సాగర్‌తోపాటు మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జీవన్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, వైస్ ఎంపీపీ దేవేందర్, మచ్చర్ల సాగర్, ఎర్రం ముత్యం, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు అంకాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



పిప్రిలో ప్రచారం చేస్తున్న జీవన్ రెడ్డి

అవినీతి పాలనను అంతమొందించాలి

కమ్మర్‌పల్లి: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అవినీతిపాలనను అంతమొందించాలని ఎంపీ అర్వింద్ పిలుపునిచ్చారు. బాల్కొండ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణ బుధవారం కమ్మర్‌పల్లిలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీ అర్వింద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగు పడిందని విమర్శించారు. ఏలేటి అన్నపూర్ణ మాట్లాడుతూ.. తన భర్త మహిపాల్‌రెడ్డికి కమ్మర్‌పల్లి అంటే ఎంతో అభిమానం ఉండేదని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అంతకుముందు బాల్కొండ నుంచి మెండోరా, ఏర్గట్ల మీదుగా కమ్మర్‌పల్లికి చేరుకున్న అన్నపూర్ణ ర్యాలీకి కమ్మర్‌పల్లిలో నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లిఖార్జున్‌రెడ్డి, నాయకులు రెంజర్ల గంగారాం, కట్ట సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో అర్వింద్, అన్నపూర్ణకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఆలయంలో ప్రత్యేక పూజలు

బాల్కొండ: మండలంలోని శ్రీరాంపూర్ వద్ద ఉన్న చిలుకల చిన్నమ్మ ఆలయంలో అన్నపూర్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి కారు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ చేసింది తక్కువ.. చెప్పుకున్నది ఎక్కువ అని విమర్శించారు. ఆమెవెంట మల్లికార్జున్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, మోహన్, మండల అధ్యక్షుడు అంబటి నవీన్ తదితరులున్నారు.

బీజేపీలో చేరికలు

కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు అన్నపూర్ణ సమక్షంలో బీజేపీలో చేరారు. చౌట్‌పల్లిలో ఆమె వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లిఖార్జున్‌రెడ్డి, నాయకులు గంగనర్సయ్య, గంగాధర్, తూం రమేశ్, దేవేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా



ప్రచారం చేస్తున్న వినయ్‌రెడ్డి

మాక్లూర్(ఆర్మూర్): తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని నిజాయితీగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని మానిక్‌బండార్, అమ్రాద్ , మానిక్‌బండార్ తండా, ముత్యంపల్లి, అమ్రాద్‌తండాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు గెలిచిన వ్యక్తి కుట్రలు, కుతంత్రాలకు తెరలేపి గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొల్పారని విమర్శించారు. తనకు ఓసారి అవకాశమిస్తే ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్, బీజేపీలకు చెందిన కొందరు కాంగ్రెస్‌లో చేరారు. మానిక్‌బండార్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు వినయ్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డేగ పోశెట్టి, ఎనుగంటి గంగాధర్‌గౌడ్, కలిపే రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జైసింగ్, డానియల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన్ గడ్డపై కాషాయ జెండాఎగరడం ఖాయం

రెంజల్(బోధన్): బోధన్ గడ్డపై వచ్చే ఎన్నికల్లో కాషాయజెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెంజల్ మండల కేంద్రంలో బుధవారం పలువురు వార్డు సభ్యులు, యువకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఆరోపించారు. అప్పులు తీర్చుకుని అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని, ఆ పార్టీలో గెలిచిన వారంతా బీఆర్‌ఎస్‌లో చేరుతారని అన్నారు. ఎంపీపీ లోలపు రజని, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపికృష్ణ, నాయకులు చుక్క రాజుగౌడ్, కిషోర్, సంతోష్, పోచయ్య, బుజ్జి, భాస్కర్‌రెడ్డి, యోగేశ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన యువకులతో మోహన్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

ఎడపల్లి(బోధన్): జైతాపూర్ గ్రామానికి చెందిన నుడా డైరెక్టర్ మధుగౌడ్ తన పదవికి, బీఆర్‌ఎస్ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. అదే గ్రామానికి చెందిన కిష్టాపురం రవి గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి, పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామన్నారు. ప్రస్తుతం మండల స్థాయి నాయకులు గ్రామాల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలో కొనసాగుతున్నారని వారు ఆరోపించారు. అలాంటి వారు ఉన్న పార్టీలో కొనసాగడం ఇష్టం లేక దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు) - 9.40. భగవంత్‌కేసరి(తెలుగు) - 4.10 లియో(తెలుగు) - 10.30
స్క్రీన్-2 –	లియో(తెలుగు) - 11.15. 2.40. 6.05. 9.30
స్క్రీన్-3 –	భగవంత్ కేసరి (తెలుగు) - 11.55. 3.20. 6.45. 10.10
స్క్రీన్-4 –	టైగర్ నాగేశ్వరరావు (తెలుగు)-11.15. 2.50. 6.25. 10.00

తీరనున్న రాకపోకల ఇబ్బందులు

- తొండాకూర్–కుద్వాన్‌పూర్ రోడ్డులో వంతెన పనులు ప్రారంభం
- రూ.2.30కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలో తొండాకూర్ నుంచి కుద్వాన్‌పూర్‌కు వెళ్లే రోడ్డు మార్గంలో ఎట్టకేలకు వంతెన రానుంది. తొండాకూర్ శివారులో వర్షాలకు బీటీ రోడ్డు కోతకు గురవుతున్న ప్రాంతంలో బ్రిడ్జిని కట్టేందుకు పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం నీటి ప్రవాహం తగ్గడంతో వారధిని నిర్మించే చోట జేసీబీతో తవ్వేస్తున్నారు. ఇందుకు అధికారులు రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఐతే, పక్క నుంచి రాకపోకలు జరిగేలా తాత్కాలికంగా మట్టితో డైవర్షన్ రోడ్డును వేస్తున్నారు.

బైపాస్ రోడ్డు కోతకు గురవడంతో..

డొంకేశ్వర్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆర్మూర్‌తోపాటు తదితర ఊర్లకు వెళ్లడానికి తొండాకూర్ మీదుగా కుద్వాన్‌పూర్ వరకు బైపాస్ రోడ్డును గతంలో వేశారు. కానీ, వర్షాకాలంలో ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు ఎక్కువగా రావడంతో తొండాకూర్ శివారులో బీటీ రోడ్డు కోతకు గురైంది. పైపులు వేసి వాటిపై మట్టిని పోసినప్పటికీ వరద ఉధృతిని తట్టుకోలేక మళ్లీ కొట్టుకుపోయింది. కాగా, మూడు నెలల క్రితం నందిపేట్‌కు చెందిన ఓ యువకుడు ఇక్కడే ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మరణించాడు. దీంతో వంతెన నిర్మించాలని అధికారులపై ఒత్తిడి పెరిగింది. ప్రభుత్వానికి ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు పంపించగా, ఇటీవల రూ.2.30కోట్లు మంజూరు చేసింది. అయితే, టెండరు పూర్తయినప్పటికీ నీటి ప్రవాహం ఉండడంతో సదరు కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టలేదు. ప్రస్తుతం నీటి ప్రవాహం తగ్గడంతో వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు. మొత్తం 20 మీటర్ల మేర బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఎట్టకేలకు పనులు షురూ కావడంతో త్వరలోనే వంతెన రానుందని, రాకపోకలకు ఇబ్బందులు ఉండవని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యం కాకుండా వంతెనను వీలైనంత త్వరగా నిర్మించాలని అధికారులను కోరుతున్నారు.

"పనులు వేగవంతం చేస్తాం..

రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందుగా డైవర్షన్ రోడ్డును వేస్తున్నాం. అది కాగానే వంతెనను నిర్మించడానికి గుంతలు తవ్విస్తాం. వారం రోజుల్లో పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా నాణ్యతతో కూడిన బ్రిడ్జిని నిర్మిస్తాం. – రఘు, ఏఈ, ఆర్‌అండ్‌బీ

గ్రామీణ బ్యాంకులో ప్రతిభ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న బ్యాంకు అధికారులు, స్థానికులు

నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండలం వెల్మల్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో బుధవారం ప్రతిభ వేడుకలను నిర్వహించారు. దేశంలో ఉన్న 43 రీజినల్ రూరల్ బ్యాంకుల్లో 2022–23 వార్షిక సంవత్సరానికి తెలంగాణ గ్రామీణబ్యాంకు మొదటి స్థానంలో నిలిచిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కొటిక కిషన్, సర్పంచ్ మచ్చర్ల సాయమ్మగంగారాం, అరుణ్, దారం సురేశ్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.